జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శుక్రవారం 8 ఆగస్టు 2025
పేజీలు : 10



# మొదలైన రాఖీ పండుగ సందడి!

ప్రధాన రోడ్లలో వెలిసిన దుకాణాలు

ఊపందుకున్న రాఖీల అమ్మకాలు

అభిరుచులకు అనుగుణంగా వెరైటీలు

ఫ్యాన్సీ రాఖీలకు పెరిగిన డిమాండ్

# నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచంలో ఎంతో ప్రసిద్ధి చెందినది

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన నారాయణపేట చేనేత ఉత్పత్తులను ఆదరించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో చేనేత జౌళి శాఖా ఆధ్వర్యంలో చేనేత కార్మికులు చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచంలో ఎంతో ప్రసిద్ధి చెందాయని తెలిపారు.



# ముత్తూట్ ఫైనాన్స్‌లో.. తాకట్టు బంగారం మాయం




9 తులాల నెక్లెస్ బంగారం అమ్ముకున్న సిబ్బంది

బ్యాంక్ ఆడిట్లో బయటపడ్డ వైనం

సిబ్బందిపై అచ్చంపేట పీఎస్‌లో పిటిషన్ దాఖలు చేసిన యాదమ్మ

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ముత్తూట్ ప్రైవేట్ ఫైనాన్స్ లో ఓ కస్టమర్ 9 తులాల నెక్లెస్ చైన్ ను ముత్తూట్ ఫైనాన్స్లో మూడు నెలల కిందట తాకట్టు పెట్టగా.. ముత్తూట్ ఫైనాన్స్లో పని చేస్తున్న బ్యాంక్ మేనేజర్ నాగార్జున సిబ్బంది హరీష్ చేతివాటం ద్వారా బ్యాంకు నుంచి నక్లెస్ ను బయటకు తీసి లింగాల మండలం లోని ఓ గోల్డ్ స్మిత్ వ్యక్తి దగ్గర కరిగించి అమ్ముకొని సొమ్ము చేసుకున్న సంఘటన కలకలం రేపింది.

# ప్రజలందరికీ చేనేత పట్ల అవగాహన పెంచాలన్నదే జాతీయ చేనేత దినోత్సవం ఉద్దేశం



చేనేతకు ప్రాధాన్యం ఇస్తూ,ప్రతి ఒక్కరూ గద్వాల చీరలే బహుమతిగా ఇచ్చి,మన సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# మొదలైన రాఖీ పండుగ సందడి!

ప్రధాన రోడ్లలో వెలిసిన దుకాణాలు
ఊపందుకున్న రాఖీల అమ్మకాలు
అభిరుచులకు అనుగుణంగా వెరైటీలు
ఫ్యాన్సీ రాఖీలకు పెరిగిన డిమాండ్




**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 07 ప్రజా జ్యోతి** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేకగా నిలిచే రాఖీ పండుగను మన తెలుగు సంస్కృతిలో ఎంతో పవిత్రంగా భావిస్తారు.రాఖీ పండుగ సోదరి, సోదరుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక.రాఖీ పండుగరోజున సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టి అన్నా చెల్లెలి మధ్య ఉన్న బంధాన్ని బోలోపేతం చేస్తుందని నమ్మకం.సోదరుడు కూడా తన సోదరికి బహుమతులు ఇచ్చి ఎల్లవేళలా కష్ట సుఖాలలో అండగా ఉంటానని మాట ఇస్తాడు.ఈ జరుపుకోనున్నారు. రాఖీ పండుగ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై ఉన్న చిరువ్యాపారస్తులు, వక్ఫ్ కాంప్లెక్స్ లో ఉన్న దుకాణాలు, బస్టాండ్ పరిసరాలలోని దుకాణాలు రద్దీగా మారాయి.-ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి :ఐ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా రకరకాల రాఖీలను ముంబై,కోల్ కతా రాష్ట్రాల నుంచి జిల్లా వ్యాపారులు దిగుమతి చేసుకొని విక్ర యిస్తున్నారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రాఖీ దుకాణాలలో నాగర్ కర్నూల్ పట్టణంతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చి రాఖీలను ఇతర పండుగ వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.రూపాయి మొదలుకొని



వెయ్యి రూపాయల వరకు రాఖీలు అందుబాటులో ఉన్నాయని,వెండి రాఖీలకు, బంగారు పూత రాఖీలకు,పూసల రాఖీలకు, ఫాన్సీ రాఖీలకు డిమాండ్ బాగా పెరిగిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. -రద్దిగా మారిన ప్రధాన రోడ్లు :ఐ శనివారం రాఖీ పౌర్ణమి,ఆదివారం సెలవు దినం కావడంతో పాఠశాలకు,కళాశాలకు రెండు రోజులు సెలవులురావడంతో శుక్రవారం సాయంత్రం నుంచే విద్యార్థులు ఇంటి బాట పట్టానున్నారు. దీంతో జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్లలో రాఖీ సెంటర్లు రద్దీగా మారనున్నాయి. ఫాన్సీ రాఖీలకు డిమాండ్ :ఐ ఈసారి ప్రతి ఒక్కరూ ఫ్యాన్సీ రాఖీలకను ఎక్కువ ఇష్టపడుతున్నారని, తేడాది కంటే ఈసారి ఎక్కువ వెరైటీలు తీసుకొచ్చామని, ఒక రూపాయి నుంచి మొదలుకొని వెయ్యి రూపాయల విలువ చేసే రాఖీలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని వ్యాపారస్తులు తెలిపారు.

# ముత్తూట్ ఫైనాన్స్ లో.. తాకట్టు బంగారం మాయం

ఎ9 తులాల నెక్లెస్ బంగారం అమ్ముకున్న సిబ్బంది
ఎబ్యాంక్ ఆడిట్లో బయటపడ్డ వైనం
ఎసిబ్బందిపై అచ్చంపేట పీఎస్ లో పిటిషన్ దాఖలు చేసిన యాదమ్మ




**నాగర్ కర్నూల్ ఆగస్ట్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ముత్తూట్ ప్రైవేట్ ఫైనాన్స్ లో ఓ కస్టమర్ 9 తులాల నెక్లెస్ చైన్ ను ముత్తూట్ ఫైనాన్స్లో మూడు నెలల కిందట తాకట్టు పెట్టగా.. ముత్తూట్ ఫైనాన్స్లో పని చేస్తున్న బ్యాంక్ మేనేజర్ నాగార్జున సిబ్బంది హరీష్ చేతివాటం ద్వారా బ్యాంకు నుంచి నక్లెస్ ను బయటకు తీసి లింగాల మండలం లోని ఓ గోల్డ్ స్మిత్ వ్యక్తి దగ్గర కరిగించి అమ్ముకొని సొమ్ము చేసుకున్న సంఘటన కలకలం రేపింది. బాధితులు వివరాల మేరకు ఇలా ఉన్నాయి అచ్చంపేట పట్టణానికి చెందిన యాదమ్మ తమ అవసర నిమిత్తం అచ్చంపేట బ్రాంచ్ ప్రైవేట్ ముత్తూట్ ఫైనాన్స్లో తమ అవసర నిమిత్తం బంగారం కుదబెట్టి ఏడు లక్షల రూపాయలు తీసుకోగా.. మంగళవారం సాయంత్రం గోల్డ్ లోన్ తీసుకున్న బంగారాన్ని రిలీజ్ చేసుకోవడానికి రాగా ఒక మాసం నుండి ఈరోజు రేపు రమ్మని బ్యాంక్ సిబ్బంది పురమాయించడం తథంగా మారింది. కాగా మంగళవారం రోజు బ్యాంక్ సిబ్బంది ఆడిట్ కొరకు రాగా బ్యాంకులో కుదబట్టిన 9 తులాల బంగారం ఎక్కడ ఉన్నదని.. సిబ్బంది హరీష్ బ్యాంక్ మేనేజర్ నాగార్జున.. ఆడిట్ సిబ్బంది అడగగా అసలు విషయం బయటకి రావడం ద్వారా బాధితురాలు గోల్డ్ లోన్ నిమిత్తం పెట్టిన తమ నక్లెస్ ని కరిగించి అమ్ముకోవడం జరిగిందని గ్రహించగా.. కుటుంబ సభ్యులు పట్టణ ప్రజలు విలేకరులు నిలదీయగా.. బ్యాంకు సిబ్బంది సేమ్ అలాంటి నెక్లెస్ చేయించి తీసుకొని రాగా.. ఈ నక్లెస్ తమది కాదని భీష్మించుకుని కూర్చొని తమ నక్లెస్ అదే కావాలని సిబ్బందితో వాగ్వాదం చేసిన విషయం విధితమే.. ఇదిలా ఉండగా బ్యాంకు మేనేజర్ నాగార్జున సిబ్బంది బైరసలకు దిగివచ్చి బ్యాంకు పరువు పోతుంది మీకు ఎంత కావాలంటే అంత ఇవ్వడంతో పాటు గోల్డ్ లోన్ పూర్తిగా మాఫీ చేస్తామని మాట ఇవ్వడం ద్వారా బాధితులు వెనుతిరిగినట్టు విశ్వసనీయమైన సమాచారం.

**అచ్చంపేట పోలీస్ స్టేషన్లో బాధితురాలు యాదమ్మ పిటిషన్ దాఖలు**

అచ్చంపేట ఎస్సై విజయ భాస్కర్ వివరణలో మాట్లాడుతూ.. ముత్తూట్ ఫైనాన్స్లో తొమ్మిది తులాల బంగారం తాకట్టు పెట్టగా సిబ్బంది అమ్ముకొని తమను మోసం చేశారని బాధితురాలు యాదమ్మ అచ్చంపేట పిఎస్ లో గురువారం ఫిర్యాదు చేసిందని అచ్చంపేట ఎస్సై విజయ భాస్కర్ వివరణలో తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి విచారణ చేయించి చర్యలు చేపట్టుతామని అచ్చంపేట ఎస్సై పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఎస్సై తెలిపారు

## గెజిటెడ్ కల నిజమైన వేళ

అనుకున్న ఉద్యోగాన్ని సాధించుకున్న స్వప్న



**నర్వ జూలై 7 ( ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా జిల్లా నర్వ మండలం లంకల గ్రామానికి చెందిన స్వప్న తల్లిదండ్రులు భాగ్యమ్మ ప్రభాకర్ రెడ్డి కూతురు గత కొన్నేళ్లుగా కలలుగన్న కలను ఐదు ప్రభుత్వ ఉద్యోగాలతో 100 నెరవేర్చినందుకు ఆ కుటుంబంలో ఆనందం వెలువెత్తుతున్నది, వివరాలు ఇలా ఉన్నాయి లంకాల గ్రామానికి చెందిన ఓ మదిద్దర కుటుంబంలో పుట్టిన దంపతులు భాగ్యలక్ష్మి ప్రభాకర్ రెడ్డి ల కూతురైన స్వప్న గత కొన్ని ఏళ్లుగా విద్యను అభ్యసిస్తూ ఉద్యోగరీత్యంలో ఎదగాలని తపనతో ఆమె కలగన్న ఉద్యోగాలలో కేజీబీవీ, టీజీటీ, పిజిటి, టీఎస్పీఎస్సీ, జేఎల్, ఆశలను నెరవేర్చుకున్నందున మండల ప్రజలు బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు

## జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ఉద్యమిస్తాం

-జిల్లా అభివృద్ధికి ఐదు వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించాలి
-రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్ నర్సింహా
-గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్




**నాగర్ కర్నూల్ : ( టౌన్ )ఆగస్ట్ 07ప్రజా జ్యోతి** జిల్లా సమగ్ర అభివృద్ధికి ఉద్యమిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బాల్ నర్సింహా అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల్ నర్సింహా,జిల్లా కార్యదర్శి ఎస్.ఎమ్.డి ఫయాజ్ లు మాట్లాడుతూ జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి నాగర్ కర్నూల్ జిల్లాకు 5 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి జిల్లాను అభివృద్ధి చేయాలని,అదేవిధంగా నల్లమల అడవి ప్రాంతంలో ఎంతో విలువైన ఖనిజ సంపద ఉందని,నల్లమల ప్రాంతంలో సిమెంటు పరిశ్రమ,పేపర్ పరిశ్రమ ఇతర పరిశ్రలు ఏర్పాటు చేసి,జిన్ కుంటలో దశాబ్దాలుగా ఆచరణకు నోచుకోని లెదర్ పరిశ్రమను ప్రారంభించాలని,పాలెంలోని ఇండస్ట్రియల్ ను అభివృద్ధి చేసి జిల్లాను ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలన్నారు. గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి:ఐ -జిల్లా కార్యదర్శి ఫయాజ్ అనంతరం జిల్లా కార్యదర్శి ఎస్.ఎమ్.డి ఫయాజ్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాను మరియు జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని,కేఎల్ఐ ప్రాజెక్టులోని పూర్తి ఆయకట్టు సాగు నీరు అందించేందుకు పిల్ల కాలువలు ఏర్పాటు చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరంధించాలని,అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని,కల్తీ కల్లును,బెల్టు షాపులను అరికట్టాలని లేని ఎడల సిపిఐ పోరాటాలు తప్పవన్నారు.అదేవిదంగా ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇవ్వాలని అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి ఇండ్లు ఇస్తున్నారని ఈ ధోరణిని విడనాడి పేదలైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల పేర్కొన్నారు.హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వంపై రానున్న కాలంలో పోరాటాలు తప్పవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి,కేశవులు గౌడ్, జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి,మారేడు శివ శంకర్,పట్టణ కార్యదర్శి గోపి చారి,యువజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ,కోట్రా శేఖర్ పాల్గొన్నారు.

# ప్రజలందరికీ చేనేత పట్ల అవగాహన పెంచాలన్నదే జాతీయ చేనేత దినోత్సవం ఉద్దేశం





: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల ఆగస్టు07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**చేనేతకు ప్రాధాన్యం ఇస్తూ,ప్రతి ఒక్కరూ గద్వాల చీరలే బహుమతిగా ఇచ్చి,మన సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్.చౌక్ నుంచి అనంత ఫంక్షన్ హాల్ వరకు కలెక్టర్,ఎమ్మెల్యే, అధికారులు,చేనేత కార్మికులు,కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు.కొండ లక్ష్మణ్ బాపూజీకి ఈ సందర్భంగా నివాళులర్పించారు.చేనేత వస్త్రాలు ధరిస్తూ వారసత్వాన్ని కాపాడతామంటూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం విద్యార్థులు ఫ్యాషన్ షోలో చేనేత దుస్తులతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలందరికీ చేనేత పట్ల అవగాహన పెంచాలన్నదే జాతీయ చేనేత దినోత్సవం వెనుక ఉద్దేశమని చెప్పారు.1905 ఆగస్ట్ 7న ప్రారంభమైన స్వదేశీ నినాదానికి గుర్తుగా ఈ రోజు,చేనేత గౌరవానికి జాతీయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.చేనేత వృత్తి కేవలం జీవనోపాధి మాత్రమే కాక, భారతీయ సంస్కృతిలో మూలస్తంభంగా నిలిచిందని, దీనికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. గద్వాల చేనేతకు 200 ఏళ్ల చరిత్ర ఉండి, కాటన్-సిల్క్ మేళవింపుతో తయారయ్యే గద్వాల చీరలు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు.కలెక్టర్‌గా గద్వాలకు వచ్చినప్పుడు అందరూ 'గద్వాల్ అంటే చీరలకే పేరు' అన్నారుబీఈ చీరల ఖ్యాతి గద్వాల ప్రాంత గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పుతుందని అన్నారు.చేనేత అభివృద్ధికి పరిశ్రమల, హ్యాండ్లూమ్స్ శాఖలతో కలసి ఎగ్జిబిషన్లలో గద్వాల చీరలకు ప్రత్యేక స్టాల్స్ ద్వారా మార్కెట్ విస్తరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2, 950 జియోట్యాగ్ మగ్గాలు ఉండగా, మిగిలినవాటిని గుర్తించేందుకు సంఘాలు సహకరించాలని కలెక్టర్ కోరారు.నేతన్నకు చేయూతలో 6,000 మంది ఎంపికయ్యారని, అర్హులైన మరిన్ని పేర్లు పంపిస్తే లబ్ధి కల్పిస్తామని తెలిపారు. చేనేత రుణ మాఫీలో 1,761మందికి ?12 కోట్లు మంజూరై, త్వరలో ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు. చేనేత పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎవరైనా ఇంటికి వచ్చినా, నేను ఏ వేడుకకైనా వెళ్లినా గద్వాల చీరలే బహుమతిగా ఇస్తానని, మనమందరం ఇదే చేస్తే గద్వాల చేనేతకు దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు లభిస్తుందని అన్నారు. గద్వాల చీరలను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మింత్రా వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా కేవలం రెండు రాష్ట్రాలు తెలంగాణ, మధ్యప్రదేశ్ లకు మాత్రమే ఎంపికవ్వడం, అందులో తెలంగాణ తరఫున గద్వాల చీరలకు ప్రాధాన్యత లభించడం హర్షించదగ విషయం అన్నారు.ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరిస్తూ ఆ రంగాన్ని ఆదుకోవాలని,అలా చేస్తే చేనేత కార్మికులకు గౌరవం,ఆదాయం రెండూ పెరుగుతాయన్నారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గద్వాల చీరలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు.ఇవి భౌగోళిక గుర్తింపు పొందడం గద్వాల ప్రజల ఆత్మగౌరవానికి నిదర్శనమని తెలిపారు.గద్వాల చీరలు కాటన్ సీడ్ కు జిల్లా బ్రాండ్ గా నిలుస్తుందని తెలిపారు.గద్వాల చేనేత కార్మికులు అందరికీ గుర్తింపు వచ్చే విధంగా అధికారులు జియో ట్యాగింగ్ కొరకు అధికారులు కృషి చేయాలన్నారు. జియో ట్యాగింగ్ లభించిన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. చేనేత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు. చేనేత కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలన్నింటినీ నేతలకు అందేలా,చేనేత పార్క్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని, గద్వాల చీరల ఖ్యాతిని ఇంకా పెంచేందుకు ఫ్యాషన్ షోలు, ప్రదర్శనలు వంటి ఆకర్షణీయ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గద్వాల చేనేతకు ఉన్న ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింత వెలుగొందాలంటే,అధికారులు చురుకైన భాగస్వామ్యం అవసరమని, చేనేత కార్మికుల శ్రమకు నిజమైన గౌరవం లభించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆకర్షణీయ చేనేత వస్త్రాలను ధరించి విద్యార్థులు ఫ్యాషన్ షో నిర్వహించారు. ఫ్యాషన్ షోలో గెలుపొందిన వారికి నేతన్నలకు శాసనసభ్యులు మెమొంటోలు, ప్రశంస పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళి సహాయ సంచాలకులు గోవిందయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# లద్దదారులకు రేషన్ కార్డుల పంపిణీ..



**దేవరకద్ర ఆగస్టు 7 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బలుసు పల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో గురువారం రేషన్ కార్డులు లబ్దిదారులకు ఆర్ ఐ శరత్ నాయక్ అధర్వ్యంలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలుసుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు పుట్ట చంద్రమౌళి,రేషన్ షాప్ డీలర్ గొల్ల శ్రీ లక్ష్మీ మరియు దుబ్బా అంజనేయుల్లు . బొలగం శంకర్,వడ్డే అంజి,రాము. యాగల్ల హనుమంతు. వడ్డే పెద్ద వెంకట్ .వడ్డే భీమరాజు.అంజి. పెధమకొల నర్సిములు. గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తేనే మిల్లులకు అనుమతి

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** చట్ట ప్రకారం అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తేనే మిల్లులకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ పెద్దమందడి మండలములో పర్యటిస్తూ మోజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ రాయిస్ మిల్లును పరిశీలించారు. మిల్లు స్థాపనకు అనుమతి మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా, ఆయన మిల్లు యజమానులతో మాట్లాడి, అన్ని భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు రైతులకు సరైన ధర లభించడంలో మిల్లులు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అయితే పర్యావరణ పరిరక్షణకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిని సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిపై అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. రికార్డు రూమ్ పరిశీలన సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ రికార్డు రూమ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ సరస్వతి తదితరులు ఉన్నారు.

## ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఆగస్టు07 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల డిప్యూటీ తహసీల్దార్ అజిత్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన కంటి వైద్య శిబిరం



పెబ్బేరు ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)బీ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మరియు శ్రీ.గౌ.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సార్ ఆదేశాలు ప్రకారముగా ఈ రోజు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 48మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా ఆప్తమాలిక్ ఆఫీసర్ రఘునందన్ సార్ పెబ్బేరు మండలం పరిధిలోని కంటి పొరలు వచ్చినవారు, కంటి చూపు కనబడని వారు 26మందిని గుర్తించి అట్టి వారికి వనపర్తి జిల్లాలో ఉన్న గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ కు పంపిస్తామని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక చెప్పినారు. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారులి

# అమ్మిన ప్రతి బస్తాకు పూర్తి రికార్డు ఉండాలి కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ఎరువుల విక్రయాల సరైన పత్రాలు అందుబాటులో లేనందున

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్



**కల్వకుర్తి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాల్ని ఎంఆర్పీ ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే, రిజిస్టర్ లో నమోదు వ్యత్యాసాలు ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎరువుల దుకాణాల వద్ద రాసిపెట్టిన నిల్వలు, షాపు మరియు గోదాములో ఉన్న నిల్వలను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదు చేసిన ఎరువుల విక్రయ వివరాలు మరియు నిబంధనల ప్రకారం ఉండకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల వివరాలు రిజిస్టర్లలో సక్రమంగా లేకపోవడాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. సరైన పత్రాలు ఎందుకు అందుబాటులో ఉంచలేదని అధికారులను ప్రశ్నించారు. పత్రాలు లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కల్వకుర్తి వ్యవసాయ సహకార సంఘానికి 405 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, అందజేసినట్లు రిజిస్టర్లు నమోదు చేశారని, ఒక్కో రైతుకు సరఫరా కన్నా ఎక్కువ యూరియాను అందించడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ పంటల ఆధారంగా యూరియాను అందించాలని ఇదివరకే అనేకమార్లు ఆదేశించిన, ఎందుకు పాటించలేదని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎరువుల బస్తాలను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మితే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ధరలను పర్యవేక్షించాలనీ, తరచూ ఆకస్మిక తనిఖీలు చేయాలనీ వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులకు అవసరానికి మించి ఎరువులు ఇవ్వరాదని, అదివల్ల కృత్రిమ కొరతలు ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు. అన్ని ఎరువుల దుకాణాల వద్ద నిల్వలు మరియు ధరల వివరాలు బోర్డులపై స్పష్టంగా చూపించాలనీ సూచించారు. డిఏపి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వల పరిస్థితిని పరిశీలించారు. అమ్మిన ప్రతి బస్తా పూర్తి వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. వారి వెంట అగ్రికల్చర్ ఏవో సురేష్, వ్యవసాయ సహకార సంఘం సీఈఓ వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా నూతన విద్యార్థుల ఫ్రెషర్స్ డే




**పెబ్బేరు ఆగస్టు 08 ప్రజా జ్యోతి :**తెలంగాణ మోడల్ కళాశాల పెబ్బేరు లో ఈరోజు (ఫ్రెషర్స్ డే) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ ఎర్ర అంజయ్య విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతను సాధించాలని గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు తీసుకొచ్చి మోడల్ కళాశాల కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన జి సి డి ఓ శ్రీమతి శుభలక్ష్మి మాట్లాడుతూ కళాశాల అమ్మాయిలు క్రమశిక్షణను పాటిస్తూ చదువుకోవాలని నైతిక విలువలను పాటించాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ చదువు విద్యార్థి జీవితంలో కీలకమైనది. భావి భవిష్యత్తుకు బీజం ఇక్కడే పడుతుంది కాబట్టి స్వీయ క్రమశిక్షణతో కఠోర శ్రమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన సిపిఐ పార్టీకే దక్కుతుంది




**జడ్చర్ల నియోజకవర్గం, ఆగస్టు 07, ప్రజా జ్యోతి బీ** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఈనెల 5, 6 తేదీలలో జడ్చర్ల పట్టణంలో గౌడ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మహబూబ్నగర్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 23వ మహాసభలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది మహాసభల్లో ప్రజా సమస్యలపై తీర్మానాలు ఆమోదించడం జరిగింది మొదటి తీర్మానంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పించాలని, పాలమూరు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టాలని మూడవది మాచర్ల టు గుంటూరు రైల్వే లైన్ వెంటనే కేంద్రంతో ఒప్పించి నిర్మాణం చేపట్టాలని నాలుగవ తీర్మానంగా ఈ ప్రాంతంలో పరిశ్రమల్లో పనిచేస్తున్నటువంటి అన్ని రంగాలలో కార్మికులకు పని గంటలు పెంచే 282 జీవోను వెంటనే ఉపసంహరించాలని నాలుగు తీర్మానాల్ని ఆమోదించడం జరిగింది. నాపై నమ్మకం ఉంచి సిపిఐ పార్టీ జిల్లా నూతన కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నాపై మరింత బాధ్యత పెరిగిందని, పార్టీకి అన్నివేళలా సహకరిస్తూ ముందుకు సాగుతానని అన్నారు. 8 మంది కార్యవర్గ సభ్యులతో 19 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా పరమేష్ గౌడ్, కొండపల్లి రాము, సురేష్, బాగి కృష్ణయ్య , ఆర్ అల్వాల్ రెడ్డి, గోవర్ధన్, పద్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాలు..



**దేవరకద్ర ఆగస్టు 7 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని హాజీలాపురం, లక్ష్మిపల్లి, గుడిబండ దేవరకద్ర, తదితర పాఠశాలలో గురువారము విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి రామకృష్ణ పల్సపల్లి చెన్నారెడ్డి భరత సింహారెడ్డి పరిషత్ కార్యకర్తలు దేవరకద్ర మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. నేను నీకు రక్ష కలిసి దేశానికి రక్ష అని ఒకరికి ఒకరు రక్షాబంధన్ యొక్క విశిష్టతను తెలుపుతూ ఏన బద్దో బలి రాజా దానవేంద్రో మహాబలహా అని విశిష్టతను తెలియజేస్తూ దేవరకద్ర మండలంలోని అన్ని గ్రామాల్లో అన్ని అన్ని పాఠశాలలకు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే వరకు మా పోరాటం ఆగదు

కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):** బిసి రిజర్వేషన్లు ఆమోదించే వరకు మా పోరాటం ఆగదని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైతి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలి, 50శాతం పరిమితిని ఎత్తివేయాలి,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో రోడ్డుపై ధర్నా చేస్తున్నా బీజేపీ పట్టించుకోవడం లేదు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతోంది.పార్లమెంటులో బీసీ బిల్లుపై చర్చ జరగాలి. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరగా ఇప్పటి వరకు సమాధానం రాలేదు.చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దు.బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు,కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదు. ప్రధాని మోడీ బీసీ అని చెప్పుకుంటారు. కానీ బీసీల బిల్లుపై జనగణన లో కులగణన జరుగుతుంది, 42 శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేస్తాము, బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు.. ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదుబీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలి. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే దేశానికి తెలంగాణ రోల్ మోడల్గా నిలుస్తుంది. సీఎం



రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టాడు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్గా సర్వే చేసారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే . ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నను.బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా బీజేపీ నాయకులు అడ్డుకుంటమని అనడం సిగ్గుచేటు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు మా పోరాటం ఆగదు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, కరణ్, దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం బీసీల రిజర్వేషన్ బిల్లును తక్షణమే పార్లమెంట్ లో చట్టం చేయాలి

బీసీ రిజర్వేషన్ కు దళిత జర్నలిస్టుల ఫోరం సంపూర్ణ మద్దతు

దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశ పోగు జాన్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 07:** తెలంగాణ రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నికి 42 శాతం బీసీలా రిజర్వేషన్ న్యాయమైనదని,ఈ పార్లమెంటు సమావేశంలో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వారి కార్యాలయంలో బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో చర్చ జరపాలని బీసీల న్యాయమైన కోరికను వెంటనే అమలు పరచాలని,బీసీలు వారు అడుగుతున్న రిజర్వేషన్లు న్యాయ బద్ధమైనవని రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ తీర్మానం చేసిన కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని,వెంటనే బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్లో తీర్మానం చేసి వారికి రాజ్యాంగబద్ధంగా దక్కవలసిన 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు. వెంటనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి కేంద్రం కూడా బీసీ బిల్లుకు మద్దతు తెలపాలని, కాశపోగు జాన్ డిమాండ్ చేశారు.బిసి రిజర్వేషన్ల బిల్లుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఇన్ చార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ,జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, మంత్రులకు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులందరూ ఏకరూప దుస్తులను తప్పక ధరించాలి

:జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్


విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందేలా నాణ్యమైన విద్యను అందించాలన్నారు.

**గద్వాల ఆగస్టు07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**గురువారం జిల్లా కేంద్రంలోని జమ్మిచేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, ఏకరూప దుస్తులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ,వారితో ఇంగ్లీష్ పాఠ్యంలోని పేరాగ్రాఫ్ను చదివించారు.చాలా మంది విద్యార్థులు సరైన ప్రతిభ చూపలేక పోవడంతో,కలెక్టర్ అసంతృప్తి వ్యక్తపరిచారు. చదువులో వెనుక బడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తెలుగుతో పాటు ఆంగ్ల భాషలో కూడా విద్యార్థులకు మంచి ప్రావీణ్యం కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు ధరించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తపరిచారు. విద్యార్థులందరూ విధిగా ప్రతిరోజు ఏకరూప దుస్తులను ధరించే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, 10వ, తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం



ఇప్పటినుండే కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. నిక్ వుయాచిచ్ లాంటి వారు శారీరక వికలాంగులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ దశలో కష్ట పడితేనే భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో విజయం సాధించగలుగుతారు అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు కృష్ణయ్య, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు దరిద్దాం:మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**గద్వాల ఆగస్టు07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**హైదరాబాదులో తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవం కార్యక్రమములో శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ గవర్నర్ బిజెపి సీనియర్ నాయకులు కేంద్ర మంత్రి బండార్ దత్తాత్రేయ,ఎమ్మెల్సీ ఎల్ రమణలు చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలి భవన్ నారాయణగూడ హైదరాబాద్ నందు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ గవర్నర్ ను మర్యాదపూర్వకంగా జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి ఉపాధ్యక్షులు పులిపాటి వెంకటేశ్వర్లు,తిరుమల చంద్రశేఖర్ లు కలిసి చేనేత దినోత్సవ శుభాకాంక్షలు పెద్దలకు తెలియజేశారు.

# విద్యార్థులు జీవితంలో స్థిరపడాలి


- ఇతరులకు ఆదర్శంగా ఉండాలి



**మహబూబ్ నగర్ ఆగస్టు 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రెవెన్యూ అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎస్ డిగ్రీ కాలేజీ దగ్గర గల ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో వంట గది, డైనింగ్ హాల్, విద్యార్థుల గదులు, బాత్రూమ్ లను పరిశీలించారు. మెనూ ప్రకారం అందించే భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించారు.ఆతర్వాత అదనపు కలెక్టర్ హాస్టల్ లోని లైబ్రరీని సందర్శించి, అందులోని పుస్తకాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలను విద్యార్థులు వినియోగించుకోవాలని, చదువు పై దృష్టి పెట్టి బాగా చదువుకొని జీవితంలో స్థిరపడి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. అక్కడ చదువుతున్న చాలా మంది పీజీ విద్యార్థులకు భవిష్యత్ కార్యాచరణను నిర్దేశించారు. తమ సబ్జెక్ట్ లో పట్టు సాధించి వందలకు పైగా ఉన్నటువంటి విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. వంట చేసే సిబ్బందికి జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి డా.కృష్ణ మోహన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కి వినతిపత్రం అందజేత





హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన బియ్యం అందించాలి

పురుగులు ఉన్న బియ్యం రిటన్ తీసుకోని మంచి బియ్యం పంపించాలి

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 07:**జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ శాఖ హాస్టల్,పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలనీ  గద్వాల్ జిల్లా వ్యాప్తంగా సరఫరా చేస్తున్న బియ్యంలో పురుగులు ఉండడంతో వంట ఏజెన్సీ వారికి ఇబ్బందులకు గురి అవుతున్నారు,ముక్కిన బియ్యం సప్లై చేయడంతో వారు మళ్ళీ రిటన్ ఇవ్వకపోవడంతో విద్యార్థులకు నానా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. సంక్షేమ హాస్టల్ వార్డెన్స్ మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బియ్యం మళ్ళీ రిటన్ పంపి మళ్ళీ మంచి బియ్యం తీసుకొని రావడానికి వారికి ఎక్కువ శ్రమ కావడం జరుగుతుంది కావున వీటిని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన బియ్యనీ ప్రతి పాఠశాలకు మరియు సంక్షేమ హాస్టల్స్ పంపిణి చేయాలనీ కోరారు  పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ స్పందిస్తూ మా లీగల్ టీమ్ కు పంపి ఎక్కడితే నాణ్యమైన బియ్యం లేకపోతే కచ్చితంగా వాటిని మారుస్తాం అని అన్నారు. అలాగే ఎవరికైనా బియ్యం నాణ్యమైన బియ్యం రాకుంటే సమాచారం ఇస్తే వాటి స్థానంలో వేరే బియ్యం పంపిణి చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమములో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హాలింపాష, యూఎస్ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగస్వామి,పి వై ఎల్  గద్వాల జిల్లా అధ్యక్షుడు బిరేల్లి దానయ్య, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు చెక్కులు అందజేత

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు07:** నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో బాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఆర్. డి. ఓ. కార్యాలయం లో నారాయణపేట మండలం సింగారం, నారాయణపేట మండలం పెరపల్ల, గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి భూములను ప్రభుత్వానికి అప్పజెప్పి ఇవాళ తమ చెక్కులను తీసుకోవడం జరిగిందనీ ఆర్డీవో రామచంద్రనాయక్ తెలిపారు. సింగారంలోని 11 మంది రైతులకు రూ. 19,73,600, పెరపల్లలోని 18 మంది రైతులకు రూ .63,63,610 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ అయిన ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయిన వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది కాబట్టి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగిందని  అలాగే ఇంత త్వరగా చెక్కులు ఇప్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే



డా. చిట్టెం పర్ణిక రెడ్డి కి, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఎరువులు అందుబాటులో ఉండాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్


గద్వాల ఆగస్టు07(ప్రజా జ్యోతి ప్రతినిధి):జిల్లాలో యూరియా కొరత ఏర్పడకుండ నిల్వలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసీ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ శాఖ అధికారులతో ఎరువుల నిల్వలలు,అవసరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా, డీఏపీ, పొటాష్, కంప్లెక్స్ వంటి అవసరమైన ఎరువులు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమయానికి ఎరువులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు తమ అవసరాలకు మించకుండ యూరియా కొనుగోలు చేసే విధంగా చూడాలని ,కేవలం పంటలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాలను తప్పనిసరిగా సందర్శించి, యూరియా స్టాక్ ను పర్యవేక్షించాలని ఆదేశించారు.సహాయ వ్యవసాయ అధికారులు



ఎరువుల నిల్వల లభ్యతను ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖాధికారులు రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉండి వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తు ఉండాలని సూచించారు.  ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీతలక్ష్మి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, మండల వ్యవసాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకే అన్నట్లు

కేంద్రంలో ఉన్నతమైన  హోం శాఖ సహాయ మంత్రి అయినా కార్యకర్తలకు అండ గా కేంద్ర మంత్రి బండి సంజయ్




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8( ప్రజా జ్యోతి)** నారాయణపేటకు చెందిన సామాన్య కార్యకర్త మనీ మోడీ కి జన్మదిన సందర్భంగా  గురువారం ఢిల్లీ నుండి ఫోన్ ద్వారా మనీ మోడీ కి శుభాకాంక్షలు తెలియజేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ యోగక్షేమాలు తెలుసుకొని ఆశీర్వదించారు . కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సామాన్య కార్యకర్తకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషకరం అయిందని మనీ తెలియజేశారు. ఇలాంటి నాయకులు ఉన్నది కేవలం భారతీయ జనతా పార్టీలోనే. బండి సంజయ్ అన్న అడుగు జాడలోనే నడుస్తూ. పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని మనీ తెలిపారు

## తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల ను సందర్శించిన కలెక్టర్, మహిళా అధికారులు

గురుకులంలో కలెక్టర్ రాత్రి బస

గురుకుల బాలికలకు పోక్సో  చట్టం జీవన నైపుణ్యాలు పెంపు పై అవగాహన కలిగించిన కలెక్టర్ అధికారులు



**మహబూబ్ నగర్ ఆగస్టు 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ లో ఉన్న తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల 1,2,3 ను కలెక్టర్ విజయేందిర బోయి, మహిళా అధికారులు, భరోసా కేంద్రం సిబ్బంది, తదితరులు బుధవారం రాత్రి సందర్శించారు. విద్యార్థులకు  జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,మహిళా అధికారులు, భరోసా సెంటర్ టీమ్, అర్. బి.ఎస్.కె. టీమ్, పోక్సో  చట్టం పై అవగాహన కలిగించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగించారు. ముఖ్యంగా పిల్లలు దగ్గరి, తెలిసిన వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి, దృఢంగా ఉండాలి, లైగింక వేధింపులకు పాల్పడిన, శరీర భాగాలు టచ్ చేసిన వెంటనే జీవన నైపుణ్యాలు గురించి వ్యక్తిత్వ వికాసం గురించి వివరించారు. కోమల్ అనే బాలిక వీడియో ప్రదర్శించారు, భగవంత్ కేసరి సినిమాలో హీరో బాలకృష్ణ చెప్పే డైలాగులు వినిపించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి రాత్రి భోజనం చేశారు. గురుకులం లో రాత్రి బస చేశారు. కలెక్టర్ వెంట మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, ఎస్.సి. అభివృద్ధి అధికారిణి సునీత, బి.సి. అభివృద్ధి అధికారిణి ఇందిరా, డి. అర్. డి.ఏ అదనపు పి.డి.లు శారద, ముషాయుధా బేగం, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి పద్మజ, అర్. బి.ఎస్.కె టీమ్, భరోసా టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచంలో ఎంతో ప్రసిద్ధి చెందినది





:జిల్లా కలెక్టర్ సిక్తాపట్నయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు07:** ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన నారాయణపేట చేనేత ఉత్పత్తులను ఆదరించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నయక్ తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచంలో ఎంతో ప్రసిద్ధి చెందాయని తెలిపారు. చేనేత రంగాన్ని ఆదరించడానికి ప్రభుత్వం పూనుకున్నదని ప్రతి మగ్గాన్ని జియో ట్యాగ్ చేయించాలన్నారు. చేనేత రంగం ద్వారా అనేకమంది ఉపాధి పొందుతున్నారని వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో చేనేత కార్మికుల స్థితిగతులు మగ్గాలు వారి సమస్యలపై ప్రత్యేక అధికారిని నియమించి వాటి పరిష్కారానికి త్వరలో కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికుల సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. హౌసింగ్ స్కీమ్ ద్వారా వారి ఇళ్లకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామన్నారు. జిల్లా నుండి ఇద్దరు చేనేత కార్మికులకు రాష్ట్రస్థాయిలో కోటకొండ చిన్న జిౖం కార్మికులకు ఎంపికైనందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామచందర్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులను ఆదరించి వాటికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ చేనేతను ధరించి కార్మికులకు అండగా నిలవాలని తెలిపారు. చేనేత సొసైటీ కోటకొండ అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఎనిమిది వేల పెన్షన్ ఇస్తుందని తెలిపారు. 1961 నుండి గాంధీనగర్ సహకార కేంద్రం నడుస్తున్నదని తెలిపారు. ప్రతి మగ్గాన్ని జియో ట్యాగ్ చేయాలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చేనేత పొదుపు చేనేత భరోసా క్రింద రూ .25, 03, 200 లక్షల చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు గడప జ్ఞానదేవ్ సిల్క్ సంఘం అధ్యక్షుడు రమేష్ కళ్యాణి, విజయ్ కుమార్, డి బాబు ఏ. డి. హ్యాండ్లూమ్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

– పాత పాలమూరు అర్బన్ హెల్త్ సెంటర్ లో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



**మహబూబ్ నగర్ ఆగస్టు 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల లో భాగంగా పాత పాలమూరు అర్బన్ హెల్త్ సెంటర్ లో నవోదయ నర్సింగ్ కాలేజి విద్యార్థినిలు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశువు ఆరోగ్యానికి తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమని అన్నారు. ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం అప్పుడే పుట్టిన శిశువు కు కేవలం 40 శాతం తల్లులు మాత్రమే తల్లి పాలు ఇవ్వడం జరుగుతుందని, ఇది తీవ్రమైన విషయంగా భావించాలన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టాలి, తల్లి పాలే శిశువులకు మొదటి ఆరు నెలల వరకు ఉత్తమమైన ఆహారం. 50 శాతం మంది తల్లులు మొదటి ఆరు నెలలు తల్లి పాలు ఇవ్వడం లేదని తెలిపారు తల్లి – బిడ్డ ఆరోగ్యానికి కనీసం 6 నెలల వరకు కేవలం తల్లి పాలు పట్టాలి, తల్లి పాలల్లో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయి. తల్లి పాల వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది, అంటువ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది. తల్లులు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తల్లి పాలు ఎంతో అవసరం. ప్రభుత్వాలు , ఆరోగ్య సంస్థలు తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి, తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నర్సింగ్ విద్యార్థినిలు, తల్లులు పాల్గొన్నారు. అనంతరం పాత పాలమూరు లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ముగ్గు పోసుకున్న లబ్ధిదారు చిత్ర తో మాట్లాడి ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

??చేనేత కార్మికుల తో ర్యాలీ నిర్వహణ

??మారుతున్న కాలానికనుగుణంగా చేనేత డిజైన్ లు రూపొందించాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మారుతున్న కాలాని కనుగుణంగా చేనేత కార్మికులు చేనేత ఉత్పత్తులు డిజైన్ లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా గద్వాల, నారాయణ పేట, అమరచింత, కొత్తకోటలు చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి గాంచినట్లు ఆమె తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి కంబళ్ల ను, షాల్స్ ను తయారు చేస్తున్నారని, జిల్లాను కూడా చేనేత ఉత్పత్తులలో ప్రముఖంగా నిలిపేలా కొత్త డిజైన్ లతో చేనేత వస్త్రాలు తయారు చేయాలని సూచించారు అదేవిదంగా ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలని తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను ధరించాలని, కనీసం వారం కు ఒక రోజు చేనేత వస్త్రాలను ధరించాలని కోరారు. మహిళలు మాత్రమే కాకుండా పురుషులు కూడా చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను ధరించాలని అన్నారు. చేనేత వస్త్రాలను ఎక్కువగా కొనడం వలన అందుబాటులోకి ధరలు వస్తాయని, చేనేత కార్మికులకు ప్రోత్సాహం ఉపాధి లభిస్తుందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ చేనేత వృత్తి కాదు ఒక గొప్ప కళ అన్నారు. గొప్ప కళ అయిన చేనేత వృత్తిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి మాట్లాడుతూ రెడ్డి చెవేత వస్త్రాలను ధరించాలని, నేత కార్మికులకు ప్రోత్సాహం అందించాలని అన్నారు. వారం లో ఒక రోజు అధికారులు, ఉద్యోగులు చేనేత వస్త్రాలు దరించేలా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. 16 మంది సీనియర్ చేనేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వకృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు అంద చేశారు సమావేశం లో నేతన్న పొదుపు, భద్రత కింద 11,48,800 రూ.ల చెక్కును చేనేత సంఘాలకు అంద చేశారు. ఈ కార్యక్రమం లో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, జిల్లా గిరిజన అభివృద్ది అధికారి జనార్ధన్, జిల్లా క్రీడలు, యువజన అధికారి శ్రీనివాస్, ఎస్.సి.కార్పొరేషన్ ఈ.ఓ సంతోష్, చేనేత జౌళి శాఖ డి.ఓ రాజేష్ బాబు, ఏ.డి. ఓ లావణ్య, సిబ్బందితదితరులు పాల్గొన్నారు. చేనేత ర్యాలీ నిర్వహణ తొలుత జిల్లా కలెక్టరేట్ గేటు నుండి చేనేత కార్మికులు ప్లా కార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం లో చేనేత స్టాల్ ను ఏర్పాటు చేశారు.

# జిల్లా వ్యాప్తంగా సంక్షేమ శాఖ హాస్టల్, పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

:విద్యార్థి సంఘాలు

గద్వాల ఆగస్టు07(ప్రజా జ్యోతి ప్రతినిధి):గద్వాల జిల్లా వ్యాప్తంగా సరఫరా చేస్తున్న బియ్యంలో పురుగులు ఉండడం చేత వంట ఏజెన్సీ వారికి ఇబ్బందులకు గురి అవుతున్నారు,ముక్కిన బియ్యం సప్లై చేయడం చేత వారు మళ్ళీ రిటన్ ఇవ్వకపోవడం చేత విద్యార్థులకు నానా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది.సంక్షేమ హాస్టల్ వార్డెన్స్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బియ్యం మళ్ళీ రిటన్ పంపి మళ్ళీ మంచి బియ్యం తీసుకొని రావడానికి వారికి ఎక్కువ శ్రమ కావడం జరుగుతుంది.కావున వీటిని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన బియ్యాన్ని ప్రతి పాఠశాల కు మరియు సంక్షేమ హాస్టల్స్ పంపిణీ చేయాలనీ కోరారు.జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ స్పందిస్తూ,మా లీగల్ టీమ్ కు పంపి ఎక్కడితే నాణ్యమైన బియ్యం లేకపోతే కచ్చితంగా వాటిని మారుస్తాం అని అన్నారు,



అలాగే ఎవరికైనా బియ్యం నాణ్యమైన బియ్యం రాకుంటే సమాచారం ఇస్తే వాటి స్థానంలో వేరే బియ్యం పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమములో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాషు, యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగస్వామి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బిరేల్లి దానయ్య, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ తదితరులు పాలుగోన్నారు.

# రైతులకు భరోసా ఇచ్చిన మాజీ శాసనసభ్యులు

యస్.రాజేందర్ రెడ్డి
కాన్కుర్తి గ్రామములో సుమారు 720 ఎకరాలు భూమి కోల్పోతున్న రైతులు
రైతులకు ప్రభుత్వ 14 లక్షలకు గాను 30 లక్షలు పునరావాసంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
మాజీ శాసనసభ్యులు యస్.రాజేందర్ రెడ్డి

**దామరగిద్ద ఆగస్టు 7(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం కాన్కుర్తి గ్రామములోని గురువారం నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్షలో నారాయణపేట మాజీ శాసనసభ్యులు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్కుర్తి గ్రామములో సుమారు 720 ఎకరాలు భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ%శీ% 14 లక్షలకు గాను 30 లక్షలు పునరావాసంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. దామరగిద్ద మండలం ను శశ్యశామలం చేసేది మన బిఆర్యస్ ప్రభుత్వం తప్ప మరి ఏ ప్రభ్యుత్వం చేయదన్నారు. జిల్లా మొత్తము ఎక్కడ రైతు నష్టపోతున్నారో అందరికీ 25 నుండి 30లక్షలు ఇస్తా అని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినారు దయచేసి రైతులు మీరు అధైర్యపడవద్దు మీ వెనకాల మేము మద్దతు తెలుపుతామని అన్నారు. ఉద్యమాన్ని రైతులకు న్యాయం జరిగేవరకు రెవెన్యు అధికారులకు నేను ఒక్కటే చెపుతున్నా ముందు మీరు గ్రామ సభలు పెట్టండి రైతులకు డీపీఆర్ ముందు చూపియండి ఏఏ సర్వేనంబర్లకు నీళ్ళు ఇస్తున్నారు ఏఏ సర్వే నంబర్లు నారాయణపేట %-% కోడంగల్ ప్రాజెక్టు కింద పోతున్నాయి పరిహారం యెంత ఇస్తున్నారు గ్రామ సభల ద్వారా వివరించండి. లేకపోతే ఈ ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు. కొడంగల్ లో భూములు కొల్పోయిన రైతులకేమో 25 లక్షలు నష్టపరిహారం ఇస్తవు మరి మా నారాయణపేట రైతులకేమో 14 లక్షలిస్తవా ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డి నోరు తెరిస్తే నేను పాలమూరు బిడ్డను నారాయణపేట కొడంగల్ నాకు రెండు కళ్ళు లాగా అని మాట్లాడుతావు కదా మరి ఇదేనా నీ రెండు కళ్ళ సిద్ధాంతం అని అన్నారు. కొడంగల్ లో భూములు కొల్పోయిన రైతులకేమో 25 లక్షలు నష్టపరిహారం ఇస్తవు మరి మా నారాయణపేట రైతులకేమో 14 లక్షలిస్తవ అంటే ఒక కన్ను అట్లా ఒక కన్నేమో ఇట్లాన అని ఏదేవా చేశారు. రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు మీ వెంట మేమున్నాం అవసరమైతే మా ప్రాణాలు పణంగా పెట్టైనా మీకు న్యాయం జరిగే వరకు పోరాడుతమని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కధలు మాత్రమే చెప్తున్నారు కానీ అభివృద్ధి చేస్తాలేరని అన్నారు. రైతుల బతుకులతో ఆడుకోవాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తు ఊరుకోదు అని అన్నారు. అధికారులు కూడా నేను హెచ్చరిస్తున్నా మీరు ఏది చేయాలన్నా చట్టప్రకారం చేయండి గ్రామ సభలు పెట్టి రైతులకు న్యాయం చేసె విధంగా పని చేయండి అంతే తప్పా అధికారా పార్టీ నాయకులకు తలొగ్గి రైతులను ఇబ్బంది పెడితే మాత్రం ఖబర్దార్ అని అన్నారు. అనంతరం కాన్కుర్తి నుండి దామరగిద్ద వరకు రైతులు చేపట్టిన పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమములో మండల మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ శాఖ అధికారి డి ఈ శ్రీకాంత్

11000 వేలు లంచం తీసుకుంటూ పట్టివేత
నష్టాలలో ఉన్నాను అని చెప్పిన వినకపోవడంతో ఏసీబీ ని ఆశ్రయించిన బాధితుడు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 07:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ కి చెందిన ఇరిగేషన్ శాఖ అధికారి డి ఈ శ్రీకాంత్ నాయుడు ఆర్డీఎస్ కార్యాలయంలో గురువారం కాంట్రాక్ట్ నుండి 11000 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు.దీనికి సంబంధించిన వివరాలు మూడు లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులకు సంబంధించి ఎంబి చేయడానికి డి ఈ రూ 12 వేలు లంచం డిమాండ్ చేయగా సార్ నా దగ్గర అంత అమౌంట్ లేవు నేనే నష్టాల్లో ఉన్నాను అని చెప్పిన వినలేదు కచ్చితంగా 11000 వేలు ఇవ్వాల్సిందే 3 శాతం అని డిమాండ్ చేయడం జరిగింది,కాంట్రాక్టర్ మహబూబ్నగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగింది మహబూబ్నగర్ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో వారి బృందం నుండి కాంట్రాక్టర్ ద్వారా డబ్బులు ఇస్తుండగా పట్టు బట్టి కేసు నమోదు చేసారు.

## నారాయణపేట మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
సొంత ఇంటిని తలపించేలా మైనారిటీ స్కూల్ నిలవాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు07:**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా.. అన్ని సౌకర్యాలు కల్పించి సొంత ఇంటిని తలపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గురువారం నారాయణపేట లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, సరుకుల గదిని, విద్యార్థులు నిద్రించే గదులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు. భోజనం చేస్తున్న ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులను భోజనం ఎలా ఉంది స్నాక్స్ లో ఎం ఇస్తారు తదితర ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ అధికారి రషీద్, ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తాం

సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్



**మహబూబ్ నగర్ ఆగస్టు 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్ అన్నారు. ఈనెల 5 6 తేదీలలో జడ్చర్ల పట్టణంలో గౌడ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మహబూబ్ నగర్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 23వ మహాసభలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహాసభల్లో ప్రజా సమస్యలపై తీర్మానాలు ఆమోదించడం జరిగిందని మొదటి తీర్మానంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పించాలని రెండవది పాలమూరు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టాలని మూడవది మాచర్ల టు గుంటూరు రైల్వే లైన్ వెంటనే కేంద్రంతో ఒప్పించి నిర్మాణం చేపట్టాలని పనిచేస్తున్నటువంటి అన్ని రంగాలలో కార్మికులకు పని గంటలు పెంచే 282 జీవోను వెంటనే ఉపసంహరించాలని నాలుగు తీర్మానాల్ని ఆమోదించడం జరిగింది. తదనంతరం సిపిఐ పార్టీ జిల్లా నూతన కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా బృంగి బాలకిషన్ ని ఎన్నుకోవడం జరిగింది. వారితోపాటు 8 మంది కార్యవర్గ సభ్యులతో 19 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా పరమేష్ గౌడ్- కొండపల్లి రాము- సురేష్- బాగి కృష్ణయ్య - ఆర్ అల్వాల్ రెడ్డి గోవర్ధన్- పద్మ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సంఘం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు07:నారాయణపేట జిల్లా కేంద్రం సుభాష్ రోడ్ లో గల భక్త మార్కండేయ దేవాలయం లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు శుభాకాంక్షలు తెలియజేశారు సంఘం సభ్యులు.ఒకప్పుడు మగ్గం చీరలు పట్టు చీరలు అంటేనే నారాయణపేట ప్రసిద్ధి అన్నట్టు ఉండేది రాను రాను నేతన్నలు తగ్గిపోవడం తో బంగారం కు ప్రసిద్ధి గా నిలిచింది. పక్క జిల్లా గద్వాల్ చీరలకు ప్రసిద్ధి గా మారింది. కారణం నేతన్న అభివృద్ధి చెందక పోవడం వల్లనే. సరైన వసతులు లేక గుర్తింపు లేక వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందక పోవడం వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. దాంతో చేనేత కార్మికులు కనుమరుగవుతున్నారు. ఇతర పనుల్లో చేరి ఆర్థికంగా మెరుగు పడడం కోసం కులవృత్తి ని పక్కన పెట్టారు.కానీ నారాయణపేట లో ఇప్పటికీ కొన్ని కుటుంబాలు మగ్గం ను నమ్ముకుని జీవిస్తున్నాయి. లాభం తక్కువ ఉన్న ఆర్థికంగా



వెనుకబడిన వృత్తిని వదిలి ఉండలేక అలాగే జీవనం సాగిస్తున్నారు. మగ్గాలు సతికిన పడ్డాయి.అసలైన చేనేత కుటుంబాలు వృత్తిని వదిలి ఇతర పనులలో స్థిరపడ్డారు. రానురాను నేతన్న కుటుంబాలు మొత్తానికే కరువైపోతాయా అన్న అనుమానం కూడా కలుగుతుంది.అందుకే నేతన్న అభివృద్ధి కోసం చేనేత కుటుంబాల అభివృద్ధి కోసం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసుకుని వారికి అండగా నిలబడతు మరింతగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని కమిటీ అధ్యక్షుడు డాక్టర్ క్యాతన్ రఘునాథ్ తెలిపారు.నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలి కుల దైవం భక్త మార్కండేయ స్వామి దేవాలయం లో స్వామిని దర్శించుకొని నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంబరి శ్రీనివాస్, తాటి కృష్ణ,ప్రధాన కార్యదర్శి తిలక్తో పాటు కార్యవర్గసభ్యులు నీలి బాలరాజ్,గడ్డం నర్సిములు,తాటి నారాయణ,సర్గం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

౦- బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**దామరగిద్ద ఆగస్టు 7(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం కానుకుర్తి ఆయా గ్రామాల భూ నిర్వాసితులతో కలసి గురువారం పాదయాత్రలో పాల్గొన్న బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ - నారాయణ పేట ఇరిగేషన్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు. భూసేకరణ చట్టం - 2013 ను అమలు చేయాలన్నారు. రైతులను మోసం చేస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం రైతులకు మద్దతు ఇచ్చి రైతులకు అండగా ఉంటామన్నారు. అనంతరం భూ



నిర్వాసితులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

పెబ్బేరు ఆగస్టు 07 ప్రజా జ్యోతి బీ మండలంలోని మోడల్ స్కూల్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకుమార్ మాట్లాడుతూ దేవతల యుద్ధ విజయం, ద్రౌపతి శ్రీకృష్ణుల అనుబంధం, లక్ష్మీదేవి బలి చక్రవర్తి ఘటనల ద్వారా రక్షాబంధన్ ప్రాచీనతను వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాఖీ కట్టి సోదరభావాన్ని పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## బ్యాంక్ సేవలపై అవగాహన



**గద్వాల ఆగస్టు07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులాంబ జిల్లా కేంద్రంలోని ఎం ఏ ఎల్ డి ప్రభుత్వ డిగ్రి కళాశాల నందు గురువారం జనసురక్ష అవగాహన క్యాంపెన్ సమావేశము నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్(అంబుడ్స్ మెన్)ఎస్. సుబ్బయ్య, హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్బీఐ సిజిఎం(అంబుడ్స్ మెన్) సుబ్బయ్య మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రతి ఖాతాదారుడు తప్పకుండా మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్ నెట్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం నిర్వహిస్తున్న జన సురక్ష క్యాంపెన్ లో భాగంగా ప్రతి ఖాతాదారుడు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా మరియు ప్రధానమంత్రి సురక్ష ,ఆటల పెన్షన్ యోజన వంటి పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎల్డిఓ కిరణ్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు కూడా సైబర్ నెరల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఖాతాదారుడు పిర్యాదు పరిష్కార వ్యవస్థ గురించి తెలుసుకోవాలని, తమకు ఎదురు అయ్యే సమస్యలను పరిష్కరించుకోవలని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కాలందర్ భాష మాట్లాడుతూ, పిల్లలు చిన్నప్పటి నుండి పొదుపు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అలాగే భవిష్యత్ అవరాలను దృష్టిలో ఉంచుకుని ఖర్చులు చేయాలని అన్నారు. డిపార్ట్మెంట్ హెడ్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బ్యాంకింగ్ సేవలపై అవగాహనతో భవిష్యత్ లక్ష్యాలను నిర్ణయించుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఓ చేతన్, ఎల్డియం శ్రీనివాసరావు, ఎస్ఎస్టి డైరెక్టర్ ఆంజనేయులు, బ్యాంక్ మేనేజర్ రామ మూర్తి, అధికారులు భరత్, డిస్టిక్ కోఆర్డినేటర్ శేఖర్, లక్ష్మణ రాజు, పరుష, ప్రతాప్, రామాంజనేయులు, ప్రకాష్, విరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పోరాట పోరాటం ఢిల్లీలో మన మండల బీసీ బిడ్డ చెన్నయ్య సాగర్




**నర్వజులై 7 ( ప్రజా జ్యోతి )** బి సి లకు 42 రిజర్వేషన్ కల్పించాలని నేడు ఢిల్లీ లోని జంతర్ మంథర్ లో తెలంగాణ ముఖ్యమంత్రి గౌ శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఢిల్లీ ధర్నా కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం ఏమ్మెల్యే మరియు మంత్రి గారు వాకిటి శ్రీహరి అన్న గారితో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ గారు నియోజకవర్గ నాయకులు మరియు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

# జోగిని మహిళల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**ఓఎంఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ ఆజమ్మ**

యోగిని మహిళల కుటుంబాలను ప్రభుత్వం సరైన ఆదుకోవాలని ఓఎంఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ రాజమ్మ అన్నారు, గురువారం ఓఎంఎఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నర్వ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఓఎంఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు సామాజిక అంశాలు అనే అంశాల మీద ఆమె మాట్లాడడం జరిగింది గత కొన్నేళ్లుగా గ్రామాలలో జోగిని భస్విని ప్రత్యేక దృష్టి సారించి ఆదుకోవలసిన అవసరముందన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సార్ , మండల సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ సార్ , గ్రామ సెక్రెటరీ బుచ్చిరెడ్డి సార్ సమైక్య అధ్యక్షురాలు మంజుల సంఘం అధ్యక్షురాలు సంతోష గారు ఏఎన్ఎం జ్యోతి మేడం గారు ఓఎంఎఫ్ మండల కోఆర్డినేటర్ ఎస్, పాల్ పాల్గొన్నారు శ్రీనివాస్ సార్ మాట్లాడుతూ జోగినీలుగా కాకూడదని చదువుకొని ముందుకు సాగాలని తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ సార్ మాట్లాడుతూ జోగినిలకు ఓఎంఎఫ్ సంస్థ





అందిస్తున్న కార్యక్రమాలు అంది పుచ్చుకొని సమాజంలో అభివృద్ధి చెందాలని చెప్పారు జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ మాట్లాడుతూ జోగినిలా సమస్యలను ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని కావలసిన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు సమైక్య అధ్యక్షురాలు మాట్లాడుతూ జోగినిలకు ఒంటరి స్త్రీలకు సమస్త చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఓఎంఎఫ్ సంస్థ హెల్త్ వర్కర్స్, వెంకటేశ్వరమ్మ, వై లక్ష్మి, కళావతి, జయమ్మ, నిర్మల, ప్రమీల, సత్యమ్మ పాల్గొన్నారు వచ్చిన అధికారులకు సన్మానం చేయడం జరిగింది

# జోగిని మహిళల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**ఓఎంఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ ఆజమ్మ**

**నర్వ జులై 7 ( ప్రజా జ్యోతి )** . యోగిని మహిళల కుటుంబాలను ప్రభుత్వం సరైన ఆదుకోవాలని ఓఎంఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ రాజమ్మ అన్నారు, గురువారం ఓఎంఎఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నర్వ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఓఎంఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు సామాజిక అంశాలు అనే అంశాల మీద ఆమె మాట్లాడడం జరిగింది గత కొన్నేళ్లుగా గ్రామాలలో జోగిని భస్విని కుటుంబాలు వీధిన పడ్డాయి వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఆదుకోవలసిన అవసరముందన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సార్ , మండల సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ సార్ , గ్రామ సెక్రెటరీ బుచ్చిరెడ్డి సార్ సమైక్య అధ్యక్షురాలు మంజుల సంఘం అధ్యక్షురాలు సంతోష గారు ఏఎన్ఎం జ్యోతి మేడం గారు ఓఎంఎఫ్ మండల కోఆర్డినేటర్ ఎస్, పాల్ పాల్గొన్నారు శ్రీనివాస్ సార్ మాట్లాడుతూ జోగినీలుగా కాకూడదని చదువుకొని ముందుకు సాగాలని తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ రమేష్




సార్ మాట్లాడుతూ జోగినిలకు ఓఎంఎఫ్ సంస్థ అందిస్తున్న కార్యక్రమాలు అంది పుచ్చుకొని సమాజంలో అభివృద్ధి చెందాలని చెప్పారు జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ మాట్లాడుతూ జోగినిలా సమస్యలను ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని కావలసిన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు సమైక్య అధ్యక్షురాలు మాట్లాడుతూ జోగినిలకు ఒంటరి స్త్రీలకు సమస్త చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఓఎంఎఫ్ సంస్థ హెల్త్ వర్కర్స్, వెంకటేశ్వరమ్మ, వై లక్ష్మి, కళావతి, జయమ్మ, నిర్మల, ప్రమీల, సత్యమ్మ పాల్గొన్నారు వచ్చిన అధికారులకు సన్మానం చేయడం జరిగింది

# విద్యార్థుల ఉపాధి కోసం టి గేట్ ప్రతినిధుల ఎంఒయులు




**మహబూబ్ నగర్ ఆగస్టు 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఐటిఐ, బిటెక్ కోర్సులలో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులకు ప్లేస్ మెంట్ కోసం టీ గేట్ ప్రతినిధులు ఎంఒయులు చేసుకున్నారు. గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా టి గేట్ కమిటి సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ ఐ.టి.ఐ / ఎ.టి.సి (బాలికలు) మహబూబ్ నగర్ ఐ.టి.ఐ లోని ఎ.టి.సి లను సందర్శించి, ఇండస్ట్రీస్కి కావలిసిన స్కిల్స్ ను ప్రతిపాదించడం కోసం మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ లను కుదుర్చుకొని, పరిశ్రమల ప్రతినిదులచే సంతకాలను చేయించుకోన్నారు. ఆన్ జాబ్ ట్రైనింగ్, ప్లేస్మెంట్, అప్రెంటిప్ , డి.యస్.టి దాదాపు 45 పరిశ్రమల ప్రతినిదులు హాజరు అయ్యారు. గురువారం ఎంఒయు లు కుదుర్చుకున్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫిసర్ ఆర్. చంద్రశేఖరం, వైస్ చైర్మన్స్ కె. శ్రీనివాసరావ్ డిప్యూటి చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ప్రాక్టరీస్ జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ , చంద్ర శేఖర్ గౌడ్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ ఎస్ కుమార్ – అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్, గోపాల్ నాయక్, మహబూబ్ నగర్ (బాలికలు) బి .శాంతయ్య మహబూబ్ నగర్ (బాలురు) లక్ష్మణస్వామి. మన్ననూర్ కె.రమేష్ బాబు వనపర్తి, కె. జయమ్మ కల్వకుర్తి, షాద్ నగర్ ఎస్వియు సత్యనారాయణ . గద్వాల్ ఐ. టి. ఐ. సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి బాలిక మృతి



**మల్దకల్ ఆగస్టు 07(ప్రజా జ్యోతి డివిజన్):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని చెట్టుకింద తిమ్మప్ప చిన్న కూతురు కీర్తి (2) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఇంటి ఆవరణలోని నీటి సంపులో పడింది. హుటాహుటిన చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి చేరుకోగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలపడంతో విషాదఛాయలు అలుముకొన్నాయి.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**దామరగిద్ద ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రక్షబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తిరుపతయ్యకు పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్మాస్టర్ తిప్పణకు పోలీస్ స్టేషన్ పోలీస్ లో సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు చేసుకున్నారు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శంభు లింగం శ్రీనివాసరెడ్డి పిడి రత్నం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిషరీస్ కాలేజీని సందర్శించిన

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**పెబ్బేరు, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** పెబ్బేరు మండలంలోని నూతన ఫిషరీస్ కాలేజ్ ప్రిన్సిపల్ సకారం ను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. కాలేజీలో నెలకొన్న పలు సమస్యల గురించి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఎన్ హెచ్ 44 రోడ్డు నుండి కాలేజీ వరకు రోడ్డు చాలా ఇబ్బందిగా ఉందనీ త్వరగా మరమత్తులు చేయవలసిందిగా ప్రిన్సిపల్ మండల కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకోచ్చారు. అందుకు వారు స్పందిస్తూ ఎమ్మెల్యే మేఘా రెడ్డితో చర్చించి పనులు త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత కాంట్రాక్టర్ తో పనులు త్వరగా పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ యుగంధర్ రెడ్డి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.